స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి




# జమీన్‌రైతు

సంపుటి : 78 సంచిక 5 2-2-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-




# వైఎస్ ఆశలపై ఏచూరి నీళ్లు!

తెలంగాణా వుద్యమాన్ని నీరు గార్చుదానికి తలపెట్టిన రెండవ ఎస్సార్సీ ప్రతిపాదనపై సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరి ఆగ్రహం వ్యక్తం చేయడం రాష్ట్ర రాజకీయాలలో తీవ్ర సంచలనానికి దారితీస్తున్నది. ఈ ప్రతిపాదన పూర్తిగా ముఖ్యమంత్రి ఆలోచనలలో నుంచి పుట్టింది కావడం గమనార్హం. ముఖ్యమంత్రి కోరికను మన్నించిన దిగ్విజయ్‌సింగ్ ప్రధానమంత్రిని కలిసి రెండవ ఎస్సార్సీ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ ఒక వినతి పత్రం కూడా ఇచ్చాడు. ఎస్సార్సీ ఏర్పాటు అంటే కనీసం ఐదారేళ్ల పాటు దాని విచారణతో కాలం వెళ్లదీయవచ్చు. అంతవరకు తెలంగాణా కోరికను భూస్థాపితం చేయవచ్చు అనుకున్నాడు ముఖ్యమంత్రి.

కానీ సీతారాం ఏచూరి దీనిపై చాలా కఠినంగా మాట్లాడారు. రెండవ ఎస్సార్సీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంటే, కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వుద్వాసన చెప్పవలసి వస్తుందని హెచ్చరించారాయన. కేంద్ర ప్రభుత్వం వామపక్షాల మద్దతుతో మాత్రమే నడుస్తున్న నిజాన్ని పరిగణనలోకి తీసుకొంటే, ఈ హెచ్చరిక తీవ్రత అర్థమౌతుంది. గత రెండున్నరేళ్లుగా వామపక్షాలకు, మన్మోహన్‌సింగ్ ప్రభుత్వానికి మధ్య చాలా విషయాలలో విబేధాలు వచ్చాయి. ప్రభుత్వరంగ సంస్థల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ, ప్రావిడెంట్ ఫండ్ మళ్లింపు, కార్మిక చట్టాల సవరణ వంటి సిద్ధాంతపరమైన అంశాలలో కూడా పొరపొచ్చాలు ఏర్పడ్డాయి. అయితే వాటి వేటికి కూడా సిపిఎం నేతలు ఇంత ఘాటుగా స్పందించలేదు. ఎస్సార్సీని వారు ఈ స్థాయిలో తీసుకోవడానికి కారణం – పశ్చిమ బెంగాల్‌లో తలెత్తే రాజకీయ సమస్యలు. గత మూడు దశాబ్దాలుగా అక్కడ గూర్ఖాల్యాండ్ రాష్ట్ర స్థాపన కోసం వుద్యమం నడుస్తున్నది. అప్పుడప్పుడు అది హింసాత్మకంగా కూడా మారుతూ వుంటుంది. కానీ రాష్ట్ర విభజనను వ్యతిరేకించి వామపక్షాలు ఆ వుద్యమాన్ని కఠినంగా అణిచి వేస్తూ వస్తున్నాయి. ఇప్పుడు ఎస్సార్సీ అంటూ ఏర్పడితే, గూర్ఖాల్యాండ్ సమస్య మరొకసారి వెలుగులోకి వస్తుంది. అదివారికి ఎంతమాత్రం ఇష్టం లేదు. సిపిఎం మనసు కష్టపెట్టే నిర్ణయం ఏదీ సోనియాగాంధీ తీసుకోరన్నది జగమెరిగిన సత్యం. అట్లా తీసుకుంటే ఆమె ప్రభుత్వమే వుండదు కదా?

ఇప్పుడు ముఖ్యమంత్రి పరిస్థితి ఏమిటి? ఎస్సార్సీ రాదు అని స్పష్టం అయిన పరిస్థితులలో తెలంగాణా వాదులకు ఏమని సమాధానం చెప్పాలి? ఎట్లా నచ్చచెప్పాలి అన్నది పెద్ద సమస్య. ఇది అదునుగా తీసుకుని టిఆర్ఎస్ రెచ్చిపోతున్నది. కె.చంద్రశేఖరరావు పల్లె బాట పేరుతో ఊరూరు తిరిగి మరీ విభజన వాదాన్ని ప్రేరేపిస్తున్నారు. ఆ వ్యామోహానికి లోనౌతున్న చోటామోటా నాయకులంతా కాంగ్రెస్‌ను వీడి టిఆర్ఎస్‌లో చేరిపోతున్నారు. ఈ వలసలు చూసి కాంగ్రెస్‌వాదులు హడలి పోతున్నారు. కరీంనగర్ ఉపఎన్నిక ఓటమి నాటి నుంచి వారిలో అసహనం పెరిగి పోతున్నది. మంత్రిపదవుల కోసమో, ముఖ్యమంత్రి మెహర్బానీ కోసమో తాము తెలంగాణా వుద్యమానికి దూరంగా మసలితే, రేపటి ఎన్నికల నాటికి తమ కాళ్ల క్రిందకు నీళ్లు వచ్చేస్తాయన్న భయంతో సతమతమౌతున్నారు. రెండవ ఎస్సార్సీ నినాదంతో కొంతలో కొంత ఉపశమనం పొందవచ్చునని భావిస్తే, సీతారాం ఏచూరి ఆ అవకాశం లేకుండా చేశాడు. ముఖ్యమం

తరువాయి 14వ పేజీలో

## మండలిలో మహిళలు

త్వరలో ఏర్పాటు కాబోతున్న శాసనమండలిలో కాంగ్రెస్ పక్షాన కనీసం 15 నుంచి 20 శాతం స్థానాలను మహిళలకు కేటాయించాలని అధిష్ఠానం సూచించినట్లు తెలుస్తున్నది. ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల నుంచి జరిగే ఎన్నికలలో; నామినేషన్ల మీద చేసే నియామకాలలో ఈ సూత్రం పాటించి తీరాలని ఢిల్లీ పెద్దలు హుకుం జారీ చేశారట. పార్టీ కార్యవర్గాలలో కానీ, చట్ట సభలకు అభ్యర్థుల ఎంపికలో కానీ మహిళలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలనేది కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ అభిమతం. ఎప్పుడే సందర్భం వచ్చినా ఈ అంశాన్ని వెలుగులోకి తెస్తున్నారామె. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం పొందలేక పోతున్నాము కాబట్టి, పార్టీ పరంగా సాధ్యమైనంత వరకు దాన్ని ఆచరించి చూపాలని చెప్తూ వుంటారు. దానికి తగినట్లే శాసనమండలిలో కూడా మహిళలకు అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రికి ఢిల్లీ నుంచి సూచన వచ్చింది. పది శాతం మహిళలకు అవకాశం ఇచ్చినా కనీసం 10 మంది వరకు మహిళలు ఎమ్మెల్సీ పదవులు పొందే అదృష్టం దక్కించుకొంటారు. ఆ భాగ్యశాలులెవరో వేచి చూద్దాం.



నెల్లూరులో రొట్టెల పండుగ

## కెవిపి మంత్రాలకు తెలంగాణా చింతకాయలు రాలుతాయా?

శాసనమండలి ఎన్నికలలో తెలంగాణా ప్రాంత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తన మాట వినక పోవచ్చునన్న గిలి మొదలైంది ముఖ్యమంత్రిలో. మంత్రివర్గ విస్తరణను కావాలనే ఆలస్యం చేస్తున్నారన్న ఆవేదన ఆంధ్ర ప్రాంతీయులలో కంటే, తెలంగాణా వాసులలో అధికంగా వుంది. టిఆర్ఎస్ రాజీనామాతో ఏర్పడిన ఖాళీలను కూడా భర్తీ చేయక పోవడం తెలంగాణా వాదులంటే ముఖ్యమంత్రిలో వున్న చులకన భావం ఫలితమే అనే చర్చ ఈ ఎమ్మెల్యేలలో వినిపిస్తున్నది. అంతరంగిక సమావేశాలలో దీన్ని బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. అయితే వారి కోరిక మన్నించి మంత్రిత్వాలు ఇచ్చే పరిస్థితిలో ముఖ్యమంత్రి లేరు. ఈ నేపథ్యంలో శాసనమండలి ఎన్నికలు వస్తున్నాయి. అధికారికంగా తాను నిర్ణయించే అభ్యర్థులకు వీరి నుంచి వెన్నుపోటు తప్పదన్న భయం ముఖ్యమంత్రి వర్గీయులందరిలో కన్పిస్తున్నది. ఎమ్మెల్యేల స్థానం నుంచి, స్థానిక సంస్థల నియోజక వర్గాల నుంచి నిలబడే పార్టీ అభ్యర్థులను ఓడించడం ద్వారా తమ అసమ్మతి అధిష్ఠానానికి అర్థమయ్యేటట్లు చేయాలని కొందరు ఎమ్మెల్యేలు ప్రచారం చేస్తున్నారట. ఈ విషయం బయటకు పొక్కినప్పటి నుంచి ముఖ్యమంత్రి మనసు మనసులో లేదు. ఈ ప్రమాదాన్ని నివారించడానికి పకడ్బందీ పథకం రచించవలసిందిగా తన ఆస్థాన మహామంత్రి తిమ్మరసు కెవిపి రామచంద్రరావును ఆజ్ఞాపించారట ఆయన. అయితే బొత్సా సత్యనారాయణ వంటి సామాన్య నాయకుడి విషయంలోనే కెవిపి మంత్రాంగం ఫలించలేదు. రాటుదేలిన రాజకీయ వాదులున్న తెలంగాణా వాసుల మీద ఆయన మంత్రాలు ఏ మాత్రం పని చేయబోతాయో వేచి చూడాలి.



## లోపలి పేజీల్లో...

- జిల్లాలో చంద్రబాబుకు ఆదరణ
- స్వర్ణభారత్ ట్రస్ట్‌లో సందడి
- నెల్లూరులో రొట్టెల పండగ హడావుడి
- ఎస్పీ, పోలీసు అధికారుల సంఘం మధ్య లడాయి
- డిఎఫ్ఐడి నిధులపై రగడ
- కబేళా సొమ్ము స్వాహా
- అయ్యవారి పల్లెలో మద్య నిషేధం
- తనువు, తనువు తగిలితేనే తృప్తి – డాక్టర్ సమరం
- జనరంజకం కాలేని – గురు



# అదిరిందయ్యా "చంద్రం"

25తేది జిల్లాలో పర్యటించిన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబును జనం బాగానే ఆదరించారు. పెళ్లకూరులో పర్యటన మొదలెట్టి నాయుడుపేట, గూడూరు, నెల్లూరు, ఉలవపాళ్ల, గౌరవరం మీదుగా కావలి చేరారాయన. నెల్లూరు, కావలిలలో బహిరంగ సభలతో పాటు మిగతా చోట్ల జరిగిన రోడ్‌షోలకు పెద్ద సంఖ్యలో జనం విచ్చేశారు. ప్రతిచోటా చంద్రబాబు కార్యకర్తలనుద్దేశించి ఉద్వేగ భరితంగా ప్రసంగించారు. కరెంటు కోత, చేనేత కార్మికుల ఆకలి చావులు, రైతుకు గిట్టుబాటు ధరలు, పెరిగిన నిత్యావసరాలు డీజిల్, పెట్రోల్ ధరలు, తెలుగుదేశం కార్యకర్తల హత్యలు, అక్రమంగా బనాయిస్తున్న కేసులు, డిఎస్సీలో లోసుగులు, అసైన్డ్ భూములు, రైతులకు



చెల్లించే నష్టపరిహారం తదితర సమస్యలపై ఆవేశంగా మాట్లాడారు.

### కాంగ్రెస్ నాయకులు మూల్యం చెల్లించాలి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 120 మంది తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు హత్య గావించబడ్డారు. ఇందుకు తగిన మూల్యం కాంగ్రెస్ నాయకులు చెల్లించక తప్పదని చంద్రబాబు హెచ్చరించారు. జిల్లా పర్యటనలో భాగంగా కస్తూరిబా కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. సమావేశంలో పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు కక్ష సాధింపు చర్యలు, అక్రమ కేసుల బనాయింపు తదితర సమస్యలను చంద్రబాబు దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన చంద్రబాబు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తొమ్మిదేళ్లు పరిపాలన చేసిందని, ఆ సమయంలో తాము ప్రతిపక్ష పార్టీల జోలికి వెళ్లని విషయాన్ని గుర్తు చేశారు.

### టిడిపి నాయకులకు హెచ్చరికలు

కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న చంద్రబాబుకు జిల్లా నాయకుల తీరుపై వారు ఫిర్యాదు చేయడంతో సున్నితంగా మందలించారు. గ్రామ స్థాయిలో పార్టీ కోసం పనిచేస్తున్న వారిని జిల్లా నాయకులు విస్మరిస్తే భవిష్యత్‌లో అడ్రస్ లేకుండా పోతారని వేదికపై ఆసీనులై వున్న నాయకులను వుద్దేశించి హెచ్చరించారు. గ్రామ స్థాయిలోని ప్రజలకు అందుబాటులో

తొరవ 14వ పేజీలో



# త్యాగానికి మరో రూపం మొహరం

త్యాగానికి, ధీరత్వానికి ప్రతీక అయిన మొహరం పండగను నెల్లూరు జిల్లాలో హిందూ - ముస్లిం సోదరులు కలిసికట్టుగా చేసుకొంటారు. ఓ రకంగా చెప్పాలంటే మొహరం పండగ పట్ల ముస్లింలకంటే హిందువులే ఆసక్తి చూపుతారు. ఈ పండగకు నెల్లూరు బారాషహీద్ దర్గా వద్ద జరిగే రొట్టెల పండగకు సంబంధముండడమే దీనికి కారణమనవచ్చు. మొహరం పండగ చేసుకోవడం వెనుక పెద్ద చరిత్రే వుంది. ముస్లిం మత స్థాపకులు మహమ్మద్ (స) పరమ పదించిన తర్వాత ప్రజాస్వామ్య పద్ధతిలో అరబ్బులు తమ ప్రతినిధిని ఎన్నుకోవడం మొదలెట్టారు. ఈయన్ను ఖలీఫా అని పిలిచేవారు. తొలి ఖలీఫాగా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ గారిని ఎన్నుకొన్నారు. ఆ తర్వాత హజ్రత్ ఉమర్, హజ్రత్ వుస్మాన్, హజ్రత్ అలీ గార్లు ఈ పదవిని అధిష్టించారు. ఐదవ ఖలీఫాగా ఇమామ్‌హుసేన్‌ను 1400 సంవత్సరాల క్రితం ఎన్నుకొన్నారు. ఆ రోజుల్లో సిరియా గవర్నర్‌గా వున్న హజ్రత్ మావియా స్వార్థ రాజకీయ సలహాలతో అధికారం కోసం పోటీ పడ్డారు. ఫలితంగా హుసేన్ - మావియా వర్గాల మధ్య యుద్ధానికి రంగం సిద్ధమయ్యింది. కానీ దయామయుడైన హుసేన్ రక్తపాతం వద్దని వెనుకకు తగ్గారు. మావియా ఖలీఫా అయ్యారు. అంతటితో ఊరుకోక తన కొడుకు యజీద్‌ను రాజుగా గుర్తించమని ప్రజలపై ఆయన ఒత్తిడి పెంచారు. ఈ విషయమై రాజ్యంలో అలజడి రేగింది. ప్రజాస్వామ్య పునరుద్ధరణ వుద్యమం బయలుదేరింది. దీనికి ఇమామ్ హుసేన్ నాయకత్వం వహించక తప్పలేదు. రాజుతో చర్చలకు కుఫా నగరానికి బయలుదేరిన ఇమామ్ హుసేన్ అడ్డుకోవడానికి మావియా పెద్ద సైన్యాన్ని పంపాడు. దీంతో ఇరువర్గాల మధ్య ప్రస్తుతం ఇరాక్‌లో వున్న కర్బలా మైదానంలో భీకర సంగ్రామం మొదలయ్యింది. చూస్తు చూస్తూనే రోజులు

ఇహము - పరము

తొరవ 14వ పేజీలో


## ద్వితీయ వర్ధంతి



శ్రీమతి నాయుడు నిర్మల గారు

మంచికి మారు పేరుగా నిలిచి,
అందరికీ ఆప్యాయతాను రాగాలు పంచిపెట్టిన

**శ్రీమతి నాయుడు నిర్మల గారు**

స్వర్గస్తులై 7-2-2007తేది నాటికి రెండు సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు చిరశాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

భర్త

నాయుడు వెంకట నరసారెడ్డి
(నెల్లూరు)

కుమార్తెలు - అల్లుళ్లు

బాలిరెడ్డి పవిత్ర - డా॥ దుర్గాప్రసాద్‌రెడ్డి, M.Ch.,
కాటంరెడ్డి హేమ - వివేకానందరెడ్డి, M.C.A.,

మనుమరాలు - మనుమడు

మోక్షదశ్రీ - సుబ్బరామిరెడ్డి



ఏ దేశ మేగినా
ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని
'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల
సాంప్రదాయం



జమీన్‌రైతు

పాఠకులకు ప్రత్యేక కానుక

NIPPO Radium Torch

డెబ్బయ్ ఎనిమిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా నిప్పో రేడియం టార్చ్‌లైట్ అందిస్తున్నాము. 1-1-2007 నుండి 31-3-2007 మధ్య సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

సంవత్సర చందా రూ.200

జమీన్‌రైతు, వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001.

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

# గగనకుసుమం 5

## రావినూతల సువర్ణా కన్నన్

"రండి సర్!" అన్నాడు భార్గవ లేస్తూ...

"వెళ్లు అన్నా!... పదివేలు చాలుగా?" అన్నాడు ప్రకాశరావు. "చాల్చాలు" కంగారుగా అంటూ లేచాడు జనార్దన్. మరోసారి ప్రకాశరావుకి చెప్పి, జనార్దన్‌తో కలిసి వెళ్లిపోయాడు భార్గవ.

***

జనార్దన్ కుటుంబం అన్నగారి నీడలో హాయిగా బతికేస్తోంది. పిల్లలిద్దర్నీ కావేరి, శశాంక్ చదివే ఖరీదైన స్కూల్లోనే చేర్పించాడు ప్రకాశరావు. అందరూ కలిసి కార్లోనే వెళ్లేవారు స్కూల్‌కి. జనార్దన్, అన్నగారికి, సుమిత్ర తోటి కోడలికి చేతనైనంతలో పనిపాటల్లో సాయం చేస్తున్నారు. మహేష్, రమల రూపాలే కాదు మాటతీరు కూడా మారిపోయింది. ఓ విధమైన అహం చోటు చేసుకుంది. సుమిత్ర మరింత నిశ్చింతగా కాలం గడుపుతోంది. అంతేకాదు, కావేరి మంచి చెడ్డలన్నీ తనే చూసుకుంటోంది.

మరో చిత్రం ఏమిటంటే కావేరి గదిలోనే రమ, మహేష్‌లు కూడా పడుకుంటున్నారు. కొన్నాళ్లు శశాంక్ కూడా వాళ్లతో కలిసినా ఎందుకో తర్వాత ఒంటరిగా మరో గదిలో పడుకొంటున్నాడు. అందరూ అన్ని రకాలుగా హేపీగా వున్నా, జనార్దన్ మాత్రం ఏదో అనీజీగా ఫీలవుతున్నాడు. పనుల ఒత్తిడితో తల మునకలవుతున్న ప్రకాశరావు అది గమనించక పోయినా, లలిత గమనించింది. ఆ విషయమై సుమిత్రని అడిగింది.

"ఏం లేదక్కా!" ఏం పనీపాటా లేకుండా తిని కూర్చోవడం ఇబ్బందిగా వుంది. ఈ విషయం నాతో చెప్పారు. నేన్నీకు చెప్పాలనుకుంటుండగానే నువ్వే అడిగావు!" అంది సుమిత్ర. "నిజమే" అతనికంటూ ఏదైనా పనుండాలనుకో! అయినా ఇంటి విషయాలు ఇప్పుడు చాలా వరకు తనే చూస్తున్నాడుగా?

" నా మొహం! ఇంటి విషయాలు ఆయన చూడ్డం ఏమిటి. అన్ని పన్లూ పనివాళ్లే చూసుకుంటున్నారు. ఆయన మాత్రం దంచేవాళ్ల పక్కనుండి 'ఉస్' అనే వాళ్లలా తయారయ్యారు" నవ్వింది సుమిత్ర. లలిత కూడా నవ్వి – "సరేలే ఇవాళ రాత్రికి ఆయన గారి దగ్గర చెప్పమను. మన దివాణంలో పన్లకేం లోటు"



అంది. అన్నట్టే ఆ రాత్రి భోజనాలయ్యాక హాల్లో ఈ ప్రస్తావన తెచ్చాడు జనార్దన్, భార్య సలహా మేరకు.

"ఓ! మీ వదిన చెప్పింది నా పనుల మీద నేను తిరుగుతుంటే ఒంటరిగా కూర్చున్న నీకు బోర్ కొట్టడం సహజమే. మన ఆఫీసులో నీకే పని చెయ్యాలనిపిస్తే ఆ పని చేసుకో!" అన్నాడు ప్రకాశరావు ఆప్యాయంగా. "ఏం చెయ్యాలో కూడా నువ్వే చెప్పన్నయ్యా!"

"నేను చెప్పడం ఏమిట్రా? నువ్వు చదువుకున్నవాడివి. నీకేది చెయ్యాలనిపిస్తే అది చెయ్యి!" ఇన్నాళ్లకి తమ్ముడికి బాధ్యత తెలిసినందుకు మురిసిపోతూ అన్నాడు ప్రకాశరావు.

"... ... ..."

"ఏవిటి నీ మనసులో ఏదైనా వుందా? వుంటే చెప్పరా?" నవ్వుతూ మళ్లీ ప్రకాశరావు అన్నాడు. "ఫలానా అనేం లేదు కాకపోతే నీ పిఎస్‌గా వుండాలని మాత్రం రవంత కోరిక వున్నమాట నిజం" అన్నాడు జనార్దన్ వుత్సాహంగా. పిఎస్ గానా?

**జరిగిన కథ**

**ప్రకాశరావు కోటీశ్వరుడు. ఆయన కుమార్తె కావేరి. ఆమె పుట్టిన రోజు వేడుకలకు ప్రకాశరావు తమ్ముడు జనార్దన్ కుటుంబ సమేతంగా వస్తాడు. ఈ ఇంట్లోనే వుండే మేనల్లుడు శశాంక్‌పై జనార్దన్, అన్నకు పితూరీలు చెప్తాడు. వీటిపై శశాంక్ మామకు వివరణ యిస్తాడు. జనార్దన్ అన్న ఇంట వచ్చి స్థిరపడతాడు. కానీ పిల్లలు శశాంక్, మహేష్, రమల మధ్య పొరపొచ్చాలు ఏర్పడుతాయి. ఈ విషయమై ప్రకాశరావుకు శశాంక్ ఫిర్యాదు చేస్తాడు.**

**ఇక చదవండి...**

అవునన్నయ్యా! ఇన్నాళ్లూ తెగిన గాలిపటంలా తిరిగాను. ఏ బాధ్యతా తెలియకుండా ఓ వేస్ట్‌కార్డ్‌లా మిగిలాను. కానీ ఆ దైవం నీ రూపేణా వచ్చి నన్నో మనిషిని చేశాడు. అందుకే... నీ వెంటే వుంటూ రాముడికి లక్ష్మణుడిలా సేవలు చెయ్యాలని నా ఆరాటం!" కృతజ్ఞత నిండిన గొంతుతో అన్నాడు జనార్దన్. తమ్ముడి మాటలకి ప్రకాశరావు కళ్లు చెమ్మగిల్లాయి. "అంతంత మాటలొద్దు జన్నా! మనిద్దరం, ఒక తల్లి పిల్లలం. తమ్ముడు ఇబ్బందుల్లో వున్నప్పుడు చేరదీసి ఆదరించడం పెద్ద దైవత్వమేం కాదు. అసలు నువ్వలా ఆలోచించనే వద్దు" అన్నాడు ఆప్యాయంగా.

అయితే నేను నీ పిఎగా వుండనా? ఆశగా అన్నాడు జనార్దన్. కానీ భార్గవ చాలా రోజులుగా నా దగ్గరుంటున్నాడు. నా పిఎ, పిఎస్ కూడా అతనే. ఈ బిజినెస్‌లు గురించి నా కన్నా అతనికే బాగా తెలుసు. ఇప్పుడతన్ని కాదంటే... అతన్ని వుద్యోగంలోంచి తియ్యద్దన్నయ్యా! మరో మంచి జాబ్ ఇవ్వు... అన్నగారి మాట పూర్తి కాకుండానే అన్నాడు జనార్దన్.

అలా ఒక్కసారిగా వుద్యోగం మారిస్తే చాలా ఇబ్బందులుంటాయిరా. పోనీ ఓ పని చెయ్యి! కొన్నాళ్ల పాటు, నువ్వూ మన భార్గవతో కలిసి తిరుగు, అతను చేసే పనులు, మాట్లాడే తీరూ గమనించు. కాస్త ఎక్స్‌పీరియన్స్ వచ్చాక నీకింక తిరుగుండదు అన్నాడు ప్రకాశరావు.

అవునయ్యా! అలా చెయ్యి, భార్గవ మంచి కుర్రాడు. వయసుకి మించిన తెలివితేటలే కాదు. మన కుటుంబం అంటే చాలా అభిమానం. ఇంక కావేరంటే చెప్పనే అక్కర్లేదు. వచ్చినప్పుడు తనూ ఓ చిన్నపిల్లాడై దానితో ఏవో ఆటలు ఆడి నవ్విస్తాడు అంది లలిత, భార్గవని ఆకాశానికెత్తేస్తూ.

"అంతేనా... నన్ను పార్కులకు, పిక్‌నిక్‌లకు కూడా తీసుకెళ్తాడు. ఐస్‌క్రీమ్స్ కొని పెడతాడు. బర్త్‌డే పార్టీ గ్రాండ్‌గా అరేంజ్ చేస్తాడు. ఒకటనేంటి అమ్మక్కూడా బోలెడు పన్లు చేసి పెడతాడు. అందుకే నాకు భార్గవ అంకులంటే చాలా ఇష్టం అంది కావేరి.

నాక్కూడా! ఇంత పెద్దయ్యానా? అంటూ ఒక్కోసారి నన్ను పట్టుకుని గిరగిరా తిప్పేస్తాడు. అంతేకాదు, కారు డ్రైవింగ్ కూడా నేర్పుతున్నాడు. అప్పుడే నాకు లైసెన్స్ ఇవ్వరనుకో, నేనింకా చిన్న పిల్లాన్నేగా! నవ్వుతూ అన్నాడు శశాంక్. అయ్యబాబోయ్! భార్గవ గారికి ఇంతమంది అభిమానులా? లాభం లేదు, నేనసలే అర్భకుణ్ణి నాకతనంత శక్తి లేదు అన్నాడు జనార్దన్ భయం నటిస్తూ.. అంతా నవ్వేశారు.

తర్వాత పిల్లలు తమ గదుల్లోకి వెళ్లిపోయారు. పెద్దలు ఏవేవో మాట్లాడుకున్నారు చాలాసేపు. నిజానికి ప్రకాశరావుకి అంత తీరిక వుండదు. కానీ ఏ మాత్రం తీరిక వున్నా రాత్రులు అంతా కలిసి మాట్లాడుకోవడం, నవ్వుకోవడం అతనికిష్టమైన వాటిల్లో ఒకటి.

***

ఆర్నెల్లు గడిచిపోయాయి. జనార్దన్ ఇంట్లో ఏవో చిన్నాచితకా పనులు చేస్తున్నాడు గానీ భార్గవ స్థానాన్ని ఆక్రమించలేక పోయాడు. బహుశా భార్గవ వెంట వెళ్లడం, అతన్నడిగి తెలుసుకోవడం అతనికి నామోషీగా అనిపించి వుండొచ్చు. అందుకే భార్గవ ఛాయలకే పోవడం లేదు. "పోన్లెండి, ఒక పనేమిటి... మనల్నాదుకున్న ఈ దేవతలకి ఎలాగైనా సేవలు చెయ్యొచ్చు!" అంటూ అనునయించేది సుమిత్ర భర్తని.

అయితే ఎప్పుడూ గడగడ మాట్లాడుతూ పకపక నవ్వుతూ అందర్నీ నవ్వించే శశాంక్ మూడీగా అయిపోయాడు. అందర్నీ తప్పించుకుని తిరుగుతూ ఒంటరిగా వుండసాగాడు. అది అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. ఒకటి రెండుసార్లు ప్రకాశం దంపతులు అతన్ని కూర్చో పెట్టుకుని బుజ్జగించి అడిగారు కూడా. కానీ అతనేం చెప్పలేదు.

"ఏంటోనమ్మా! శశిబాబు చాలా మారిపోయాడు. ఆ మహేష్‌బాబు వాళ్లకీ, ఈ బాబుకీ ఏదో గొడవ జరిగినట్టుంది. కాస్త మెల్లగా అడిగి తెలుసుకోండి!" లలిత ఒంటరిగా వున్నప్పుడు మెల్లగా చెప్పాడు భీముడు.

"పిల్లల మధ్య గొడవా?" విస్తుపోయింది లలిత. అది... నా అనుమానం మాత్రమేనమ్మా! ఈ మధ్య శశిబాబు వాళ్లతో అస్సలు మాట్లాడ్డం లేదు. అందుకే నాకా అనుమానం వచ్చింది. ఏవిటక్కయ్యా? అంటూ వచ్చింది సుమిత్ర. భీముడు మెల్లగా జారుకున్నాడు. ఏం లేదు సుమిత్రా! ఈ మధ్య శశి భోజనం సరిగ్గా చెయ్యడం లేదట. అలిగాడేమో కనుక్కోమంటున్నాడు భీముడు! బలవంతంగా నవ్వింది లలిత.

"అలకా! వాడికా!!" ఫక్కున నవ్వింది సుమిత్ర. చిత్రంగా చూసింది లలిత, సుమిత్ర అన్నతీరుకి. అవునక్కా వాడికసలు కోపమేరాదు, తిట్టినా పెద్దగా పట్టించుకోడు. ఒకవేళ ఒంట్లో బాగా లేదేమో మళ్లీ సుమిత్రే అంది. అవును అదే అయింటుంది అంది, మనసులో మాత్రం... "వాడికున్న కోపం, పంతం, పట్టుదల ఇంకెవరికుంటాయ్" అనుకుంటూ...

శశాంక్ విషయం భర్తతో చెప్పాలని ప్రయత్నించినా అతనేదో పని ఒత్తిడిలో వుండడం వల్ల ఆమెకు కుదరలేదు. పది రోజుల తర్వాత ఓ రోజు రాత్రి తొమ్మిదింటికల్లా ఇల్లు చేరాడు ప్రకాశరావు. భోజనం చేస్తూనే అందరితో మాట్లాడి తన గదిలోకి వెళ్లిపోయాడు. రోజూ పన్నెండు దాటితేనే గానీ ఇల్లు చేరని భర్త, రాత్రి తొమ్మిదికల్లా వచ్చేసరికి ఆనందపడి పోయింది లలిత.

ఇవాళ ఏమైనా శశిని గురించి చెప్పేయాలి... అని నిర్ణయించుకుంది. ఎందుకంటే, భీముడు చెప్పాక శశాంక్‌ని ఆమె జాగ్రత్తగా గమనిస్తోంది. నిజంగా అతనిలో చాలా మార్పు కనిపించి కూతుర్నడిగింది. ఆ పిల్ల బిక్కమొహం వేసిందే తప్ప, ఏం చెప్పలేదు. అందుకే ఎంత పొద్దుపోయినా శశాంక్‌ని పిలిపించి విషయం కనుక్కోమని భర్తకి చెప్పాలనుకుంది. అయితే భర్త ముఖంలోని అలసట, ఆమె నోటికి తాళం వేసింది. అయితే మరో అరగంటకి శశాంకే వాళ్ల దగ్గరికొచ్చాడు. "నువ్వా?" అంది లలిత విస్మయంగా తలుపు తీస్తూ... వాడు జవాబు చెప్పకుండా మేనమామ దగ్గరికొచ్చి "మామయ్యా! నేనీ ఇంట్లో వుండనా, ఎక్కడికైనా వెళ్లిపోనా?" అన్నాడు విసురుగా.

అతనడిగిన తీరుకు బిత్తరపోయాడు ప్రకాశరావు దంపతులు. ఏమైందిరా? అయోమయంగా అన్నాడు ప్రకాశరావు. అదంతా తర్వాత... ముందు ఇక్కడ నేనుండాలా? వద్దా?? మొండిగా అన్నాడు శశాంక్.

ఒద్దని ఎవరన్నా అన్నారా? అతని కళ్లలోకి పరిశీలనగా చూస్తూ అంది లలిత. ఎవరో వద్దంటే నేను పట్టించుకుంటానా! మామయ్య చెప్పాలి... నేనుండనా? వెళ్లిపోనా!

"ఛ! నువ్వెక్కడికెళ్తావురా... ఇది నీ ఇల్లే!" అన్నాడు ప్రకాశరావు చిన్నగా నవ్వుతూ... సరే నేనిక్కడుండాలంటే చిన్న మామయ్యా వాళ్లిక్కడ్నుంచి వెళ్లిపోవాలి" స్థిరస్వరంతో అన్నాడు శశాంక్. ప్రతిమల్లా అయిపోయారు ప్రకాశరావు దంపతులు. అవును వాళ్లెవరూ మనింట్లో వుండడానికి వీల్లేదు! అరిచినట్టు అన్నాడు శశాంక్. అతనన్న తీరుకి కోపం వచ్చింది ప్రకాశరావుకి.

(సశేషం)

# నకిలీ పాసు పుస్తకాలు

పొదలకూరు మండలం చెన్నారెడ్డిపల్లిలో నకిలీ పట్టాదారు పాసు పుస్తకాల భాగోతం వెలుగు చూసింది. గతంలో ఇక్కడ పంచాయితీ కార్యదర్శిగా పనిచేసిన వ్యక్తి తన చేతివాటంతో 50 మంది రైతులకు ఈ నకిలీ పాస్ పుస్తకాలను పంపిణీ చేశాడు. ఒక్కో రైతు వద్ద నుంచి రెండు నుంచి నాలుగు వేల రూపాయలు తీసుకొని ఫోర్జరీ సంతకాలతో పాసు పుస్తకాలు ఇచ్చేశాడు. గ్రామంలో రాజకీయంగా రెండు వర్గాలు వున్నా నకిలీ పాసు పుస్తకాలను ఇరు వర్గాల వారు పొందడంతో ఈ విషయంపై ఎవరూ నోరు మెదపడం లేదు. ఎమ్మార్వో కార్యాలయాల్లో వుండాల్సిన పాసు పుస్తకాలు రికార్డుల్లో నమోదు కాకుండా ఆ కార్యదర్శి చేతికి ఎలా వచ్చాయో అంతుబట్టడం లేదు. ప్రస్తుతం బదలీపై సంగం మండలంలో పని చేస్తున్న కార్యదర్శి చేసిన భాగోతంపై వున్నతాధికారులు విచారణ జరిపితే వాస్తవాలు బయట పడతాయి.



వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో జరిగిన సభలో వెంకయ్య నాయుడు, గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడి, బండారు దత్తాత్రేయ, ట్రస్టీ దీపా వెంకట్, బొల్లినేని కృష్ణయ్య

# గుప్త నిధుల త్రవ్వకాలు

గూడూరు పట్టణం గత కొంత కాలంగా గుప్తనిధుల తవ్వకం దారులకు షెల్టర్ జోన్‌గా మారింది. వివిధ ప్రాంతాలకు చెందిన గుప్తనిధుల త్రవ్వకందారులు గూడూరులో తమ బృందాలతో నివాసం వుంటున్నారు. వీరు రాత్రి సమయాల్లో కాళహస్తి, వెంకటగిరి, ఉదయగిరి, రాపూరు ప్రాంతాల్లో తాము ఎంచుకున్న చోట తవ్వకాలు జరుపుతున్నారు. విజయవాడలోని ఓ మహిళ చెప్పే దానిని బట్టి తవ్వకాలు సాగిస్తారు. ఆమె పూనకంలో చెప్పిన ప్రాంతాల్లోనే తవ్వితే నిధులు లభిస్తాయనేది వీరి నమ్మకం. గుప్త నిధుల తవ్వకాలకు వెళ్లే ముందు వీరంతా గూడూరు, మనుబోలు మధ్య రైల్వేట్రాక్ ప్రక్కనున్న బలిపీఠం వద్ద పూజలు చేసి వెళ్తున్నారు. సందాని, ఖాదర్, రాజాతో పాటు మరికొందరు ఈ ముఠాలో సభ్యులుగా వున్నట్లు, వీరికి అనంతపురం ఫ్యాక్షనిస్టులతో సంబంధాలున్నట్లు తెలుస్తోంది.

# రాముడి భూముల కెవరు రక్ష?

ప్రభుత్వ భూములను బినామీ పేర్లతో అనుభవిస్తున్న వారు ఇప్పుడు దేవాలయ భూములను అప్పణంగా దోచేసుకుంటున్నారు. చేజర్ల మండలం నాగులవేటూరు శ్రీకోదండరాముని దేవాలయ భూములను భూబకాసురులు చెరబట్టారు. 150 ఎకరాలు ఈ దేవాలయానికి వుండగా నేడు 90 ఎకరాలకే లెక్కల్లో చూపుతున్నారు. మిగతా భూములు ఏమైనాయో ఆ కోదండరాముడికే తెలియాలి. ఈ భూములకు ఆనుకొని వున్న భూముల్లో సోమశిల దక్షిణ కాలువ పనులు జరుగుతున్నాయి. దీనికిగాను నష్టపరిహా

తొరవ 14వ పేజీలో





నెల్లూరు హరనాథపురంలోని రత్నం హైస్కూల్ స్పోర్ట్స్ డే సందర్భంగా బెలూన్లు ఎగురవేస్తున్న విద్యా సంస్థల డైరక్టర్ వేణుగోపాల్ తదితరులు.

# పశువుల మందుల ఫలహారం

జిల్లాలో పశు సంవర్థక శాఖ తీరు మరీ గలీజుగా వుంది. పశువులకు అవసరమైన మందులను కొనుగోలు చేయడంలో ఆ శాఖ సిబ్బంది నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. మందుల కొనుగోలుకు సంబంధించిన రేటు కాంట్రాక్టు గడువు గత డిసెంబరుతో ముగిసింది. గడువు ముగిసేలోగా టెండర్లు పిలవాల్సి వుండగా ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టడం లేదు. పాత కాంట్రాక్టునే పొడిగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరం మొదట మూడు నెలలు, చివరి మూడు నెలలు నిధులు సకాలంలో విడుదల కాకపోడవం వల్ల మూగజీవాలను వ్యాధులు తలక్రిందులు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ

తొరవ 14వ పేజీలో



జనవరి 26తేది పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో బాలసాహిత్యంపై ఏర్పాటు చేసిన స్టాల్ వద్ద బారులు తీరిన పిల్లలు.

# రేటులేని పొగాకు

ప్రపంచ మార్కెట్‌లో మంచి డిమాండ్ వున్న దొర పొగాకు (వర్జీనియా)ను జిల్లాలోని డిసిపల్లి, కలిగిరి పొగాకు వేలం కేంద్రం పరిధిలోని 15 మండలాల రైతులు పండిస్తున్నారు. పొగాకు మార్కెట్‌లో అగ్రస్థానం వున్న దొర పొగాకును పండించే రైతులను మాత్రం వ్యాపారస్తులు నిలువునా దోచుకుంటున్నారు. ఎండనకా, వాననకా నానా యాతలు పడి పంట పండించే పొగాకు రైతులు వ్యాపారస్తుల ధరల మాయాజాలంతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఈనెల 8న ప్రారంభమైన పొగాకు వేలం ధరలు ఈ పరిస్థితికి అద్దం పడుతున్నాయి. ప్రతి ఏటా 100కు పైగా కొనుగోలు కంపెనీలు వేలం కేంద్రాల్లో పొగాకు కొనేందుకు గుంటూరు భారత పొగాకు బోర్డులో రిజిస్టర్ చేయించుకుంటారు. వీటిలో ఒక్క ఐటిసి కంపెనీయే సగానికి పైగా సరకును కొనుగోలు చేస్తుంది. ఉత్పత్తి వ్యయం ఈ ఏడాది 50 శాతం పెరిగినా గత ఏడాదికి ఇచ్చినట్లే నేడు కిలో 50 రూపాయల ధరనే నిర్దేశించడం వ్యాపారస్తుల మాయాజాలానికి నిదర్శనం.

తొరవ 14వ పేజీలో

# అయ్యవారి పల్లె ఆదర్శం

ఉదయగిరి మండలంలోని అయ్యవారిపల్లె గ్రామం మళ్లీ వార్తల్లోకి ఎక్కింది. అయ్యవారిపల్లె సర్పంచ్ ఆదిలక్ష్మమ్మ, ఎంపిటీసి సభ్యుడు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు ఏకమై మద్యనిషేధం విధించారు. ఇకపై గ్రామంలో మద్య విక్రయాలు జరగరాదని, ఎవరూ మద్యం తాగకూడదని ప్రకటించారు. మామూళ్ల కోసం బలవంతంగా మద్యం విక్రయాలు చేస్తున్న ఎక్సైజ్ పోలీసుల దిష్టిబొమ్మలను దగ్ధం చేసి ఉద్యమ తీవ్రతను లోకానికి చాటి చెప్పారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అయ్యవారిపల్లె గ్రామస్తుల నిర్ణయంతో ఆలోచనలో పడ్డారు. పరిస్థితులు ఉద్యమ రూపంలోకి వస్తే మద్యం మూలంగా ధ్వంసమైన కుటుంబాలు పెద్ద ఎత్తున వీరికి అండగా నిలిచేందుకు సిద్ధంగా వున్నాయి. గతంలోనూ మద్యపాన వ్యతిరేక ఉద్యమం అయ్యవారిపల్లె నుంచి ప్రారంభమై పెద్ద ఎత్తున సాగిన విషయం తెలిసిందే. చాలా రోజుల తర్వాత ఉదయగిరి ఉద్యమాలకు ఊపిరి పోసే దశకు చేరింది.



కావలిలో జరిగిన గొట్టిపాటి కొండపనాయుడు విగ్రహావిష్కరణ సభలో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న తెలుగుదేశం పార్టీ సర్వాధినేత చంద్రబాబు నాయుడు. ప్రక్కన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వంటేరు వేణుగోపాలరెడ్డి, రమేష్‌రెడ్డి.

# చతుర్థ వర్ధంతి

స్వయం కృషితో అభివృద్ధిలోకి వచ్చి ఎల్ల వేళలా మా అభివృద్ధిని కాంక్షించి
మమ్ము తన గుండెలలో దాచుకున్న ప్రేమ మయుడు, మా ఇంటి ఇలవేల్పు



జననం
2-12-1931

మరణం
5-2-2003

# శ్రీ గూడూరు భాస్కరరామిరెడ్డి గారు

(మాజీ మున్సిపల్ కౌన్సిలర్, నెల్లూరు)

మీరు మా మధ్యలేరన్న నిజాన్ని నమ్మలేకున్నాం.
మీరు భువిలో వున్నా, దివిలో వున్నా మీ ఆశీస్సులే మాకు శ్రీరామరక్ష

**భార్య :** గూడూరు రత్నమ్మ

**కుమారులు - కోడళ్లు :** గూడూరు మాధవరెడ్డి - అనిత
గూడూరు మహేష్‌రెడ్డి M.Tech., M.S., (U.S.A) - శ్రీదేవి B.Tech., (U.S.A)

**కుమార్తె :** ఎస్.మైథిలి

**మనుమలు - మనుమరాండ్రు :** శివరూపేష్, లక్ష్మీలాస్య, సాయిమణితేజ, అక్షిత్ (U.S.A), బావిక్ (U.S.A)

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.